# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి ...

బుధవారం 05 ఫిబ్రవరి 2025 , పేజీలు 05

# అదిలాబాద్ - మంచిర్యాల

సూర్య

www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




### నార్నూర్ మండలంలోని 30 పడకల ఆసుపత్రిని

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్**

నార్నుర్ మండలంలోని సిహెచ్‌సి ఆసుపత్రిని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రక్త నిల్వ యూనిట్ గదిని సందర్శించి



పరికరాలను పరిశీలించి అవసరమైన సిబ్బందిని త్వరగా నియమించి ప్రారంభించాలని అన్నారు.అనంతరం ప్రసూతి వార్డు, స్కానింగ్, టాయిలెట్స్‌లను పరిశీలించి నార్మల్ డెలివరీల పై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకొని రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించి, టాయిలెట్స్ రోజూ శుభ్రం చేయాలనీ,ఎక్కడైనా డ్యామేజ్ అయితే మరమ్మత్తులు చేయించాలని అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్ ,నరసింహారావు,ఎక్జిక్యూటీవ్ ఇంజనీర్ మనోహర్,. ఆదనపు డియం అండ్ హెచ్ఓ.తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్బంగా

## అవగాహనా కార్యక్రమం

### - క్యాన్సర్ వ్యాధిపైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సోన్, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్**

క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సోన్ ప్రాథమిక




ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటామని, దీని ప్రధాన ఉద్దేశ్యం క్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, నివారణా చర్యలను ప్రోత్సహించడం, ఈ వ్యాధితో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడం అని తెలిపారు. మారుతున్న జీవనశైలి కారణంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. ప్రజల నిత్య జీవన విధానంలో ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం మెరుగైన ఆరోగ్య అలవాట్లను పెంపొందించుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. నిరంతర వ్యాయామం, చక్కని ఆరోగ్య అలవాట్లను పాటించడం ద్వారా క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు అన్నారు.ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధిని నయం చేసుకోవచ్చు తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉన్నాయని సరైన చికిత్స ద్వారా క్యాన్సర్ ను నయం చేసుకోవచ్చన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు, ఆరోగ్య సంరక్షణ పథకాలు ( మిగితా...2లో )

---



## జి.ఐ.ఎస్.ఆధారిత మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ : జిల్లాలోని మంచిర్యాల మున్సిపాలిటీని ప్రభుత్వం కార్పొరేషన్గా మార్చినందున కార్పొరేషన్ పరిధిలో మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు జి.ఐ.ఎస్.ఆధారిత ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టౌన్ & కంట్రీ ప్లానింగ్ శాఖ-హైదరాబాద్ అదనపు సంచాలకులు రమేష్‌బాబు, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ శివాజీ లతో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్గా నవీకరించడం జరుగుతుందని,ఈ క్రమంలో డ్రోన్ సర్వే ద్వారా సంబంధిత వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు. సంబంధిత శాఖల ద్వారా కార్పొరేషన్ రూపకల్పనతో పాటు నివాస ప్రాంతాలు, పారిశ్రామికంగా, వ్యాపార పరంగా అభివృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించడం జరుగుతుందని, ( మిగితా 2లో )

---

### విద్యార్థులకు నాణ్యమైన విద్య

## అందించే దిశగా ప్రత్యేక చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 4 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూనే నాణ్యమైన విద్యాబోధన అందించే దిశగా



చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం మాలన్ గొంది గ్రామంలో గల గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ( మిగితా...2లో )

---

### వనమహోత్సవంలో

## పచ్చదనం పెంపొందేలా మొక్కలు నాటాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్**




వనమహోత్సవంలో పచ్చదనం పెంపొందేలా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వన మహోత్సవం-2025, కార్యక్రమ కార్యచరణ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

---

### గిరిజన మోవా లడ్డు తయారీ కేంద్రాన్ని

## ప్రారంభించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా




**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

నార్నూర్ మండలం ఖైర్దాట్వా గ్రామంలో మంగళవారం గిరిజన మోవ లడ్డు తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,పిల్లల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ రోజు మోవాలడ్డు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా




కలెక్టర్ మాట్లాడుతూ మార్కెటింగ్ సోర్సెస్ శిల్పారామం, సెక్రటేరియట్ క్యాంటీన్, సూపర్ మార్కెట్ అదిలాబాద్ , నర్నూర్ లోకల్ మార్కెట్,అంగన్వాడీ, పాఠశాలల వసతి గృహాలులో నాణ్యత ప్రమాణాలు పాటించి మార్కెటింగ్ చేసి లాభాలు పొందాలని అన్నారు.సెర్ఫ్ మహిళలు గ్రూప్ సభ్యులు కౌసల్య భాయి ఆరు గ్రూపుల సభ్యులు ముందుకు వచ్చి ఈ కార్యక్రమంను ప్రారంభించడం వల్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇదివరకు పూర్వీకులు ఇప్ప పువ్వుతో చాలా రకాల తిను బండారాలు తయారుచేసి తినేవారవి ఇప్పుడు మళ్లీ ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఇప్పపువ్వ లడ్డు తయారీ చేయడం ఇవి గర్భిణీ స్త్రీలు పిల్లలు తింటే వారికి మంచి విటమిన్స్ లభిస్తాయి గర్భిణీ స్త్రీలలో రక్త సమస్యలు ఉన్నవారికి వాటినుండి రక్షించాలంటే ఇలాంటి పోషక విలువలు గల లడ్డూలను ఇవ్వాలని కోరారు.ఈ లడ్డూలను పరిసర మండలాల్లో, ఇతర ప్రాంతాలకు సప్లై , చిన్నచిన్న కిరాణా షాపులు గాని స్వీట్ షాప్ లో సంబంధిత అధికారుల సమన్వయం తో అన్ని దుకాణాల సముదాయాలకు సరాఫర చేసి, మంచి ఆదాయం పొందాలని ఇప్పుడు ఇప్పపువ్వ సీజన్ కాబట్టి కలెక్ట్ చేసి ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ. రవీందర్, ఎంపిడిఓ, ఏపిఓ., సర్ఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

ఆయా ప్రాంతాలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, బ్రాస్రోడ్ నెట్వర్క్, ట్రాఫిక్ ప్లానింగ్, మెడికల్, నీటి వనరులు, పరిశ్రమల స్థాపన ఇతరత్రా అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల నుండి సేకరించడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, బేస్మ్యాప్ రూపొందించి సంబంధిత శాఖల ద్వారా వివరాలను సేకరించి పరిశీలించడం జరుగుతుందని, స్టడీ మ్యాప్స్ తయారు చేసి సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదించడం జరుగుతుందని తెలిపారు. ఆమోదిత ముసాయిదా ప్లాన్‌ను ప్రచురించి అభ్యంతరాలు, ఫిర్యాదులు, సలహాలు స్వీకరించడం జరుగుతుందని, అనంతరం తుది ప్రణాళికను నిర్ధారించి అమలు చేసే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మాస్టర్ ప్లాన్ సంబంధించి వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శాఖల వారిగా అందించవలసిన సమాచారం, విధులు, బాధ్యతలు, వివిధ అంశాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య
# అందించే దిశగా ప్రత్యేక చర్యలు
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన



త్రాగునీటిని అందించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేస విధంగా అధికారులు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త సేకరణ, వర్మి కంపోస్టు తయారీ, నర్సరీల నిర్వహణ విధులలో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా హాజరుకావాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, మురుగు కాలువలు, కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహొత్సవంలో పచ్చదనం
# పెంపొందేలా మొక్కలు నాటాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి....

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పచ్చదనం పెంపొందేలా లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లక్ష్యం 69 లక్షల 55వేల 300 మొక్కలు నాటే ప్రణాళికలను రూపొందించడం జరిగిందని తెలిపారు. శాఖల వారీగా వనంహొత్సవ లక్ష్యాల కార్యాచరణలను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వసతిగృహాలు, దేవాలయాలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, నీటిపారుదల, అటవీ, భూములు వంటి ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలు,మేజర్ పంచాయతీల్లో మొక్కలు నాటేందుకు అనువైన ఖాళీ స్థలాలను గుర్తించాలని సూచించారు. అటవీ, పంచాయతీ, డి ఆర్ డి ఓల ఆధ్వర్యంలో నర్సరీలలో అవసరమైన మొక్కలను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అటవీ శాఖ అధికారి నాగిని భాను, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి
## -సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్

**పెంబి,ఫిబ్రవరి 4,సూర్య మేజర్ న్యూస్:**

తమ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని రాష్ట్ర సెక్రటరీయేట్ ముట్టడికి సిద్ధమైన పెంబి మండల మాజీ సర్పంచ్ లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసారు. కొంత మంది సర్పంచ్ లను గృహ నిర్భంధించి, పెంబి, ఇటిక్యాల, కొసగుట్ట గ్రామ పంచాయతీల మాజీ సర్పంచ్లు అర్గుల పూర్ణ చందర్ గౌడ్, మద్దెల మహేందర్, రాజులను సెక్రటరీయేట్ ముట్టడికి వెళ్లకుండా అరెస్ట్ చేసి పెంబి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్బంగా సర్పంచ్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు అప్పు తీసుకోచ్చి పనులను పూర్తి చేయగా సంవత్సర కాలం ధాటి పోయినా ఇప్పటి దాకా బిల్లులను చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. స్థానిక ఎన్నికలకు ముందే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు.



## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్బంగా
## అవగాహనా కార్యక్రమం
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...

ప్రవేశపెట్టిందని, ప్రజలు వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అందిస్తున్న చికిత్సలకు కలెక్టర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు. చికిత్సల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి సంబంధించిన ప్రతి రిజిస్టర్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రోగనిర్ధారణ గది, మందుల గది, బయటి రోగుల, లోపలి రోగుల విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని నిర్వహించాలని, వైద్యులందరూ రోగుల పట్ల సేవా దృక్పథంతో ఉండి చికిత్సలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి, నివారణ, చికిత్సలు తదితర అంశాలపై వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వైద్యులు శ్రీనివాస్, తహసీల్దార్ఆ మల్లేష్, ఎం పి డి ఓ సురేష్, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర ఆస్తులు కల్పనా
## ఈజీఎస్ లోను సాధ్యం - డిఆర్డిఓ కిషన్

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 04, సూర్య మేజర్ న్యూస్:**

సుస్థిర ఆస్తుల కల్పనా ఈజీఎస్‌లోను సాధ్యమౌతుందని జిల్లా



గ్రామీణభివృద్ధి అధికారి ఎస్. కిషన్ అన్నారు. మంగళవారం ఆయన లక్షెట్టిపేట మండలం లోని జెండావెంకటాపూర్, పోతపెల్లి గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధులచే నిర్మించిన స్కూల్ కాంపౌండ్ వాల్ ను పరిశీలించారు. జెండావెంకటాపూర్ లో నిర్మించిన కాంపౌండ్ వాల్ నిర్ణీత సమయం లో నీట్ గా నిర్మించినందుకు కాంట్రాక్టర్ పెట్టెం రవిని అభినండించి సన్మానించారు. రైతులకు పశువుల కొట్టాలు, అజోల గడ్డి పెంపకం, నాడెపు కంపోస్ట్, నీటి సంరక్షణ కు చెక్ డ్యామ్స్, కిచెన్ షెడ్స్, స్కూల్ కాంపౌండ్ వాల్స్ వంటి సుస్థిర ఆస్తులు ఉపాధిహామీ పథకం లో నిర్మిస్తున్నామని అన్నారు. అయన వెంట ఎంపీడీఓ సరోజ, ఏపిఓ వేణు గోపాల్ , ఈసి స్వామి, పంచాయతీ సెక్రటరీస్ హరికృష్ణ, రాజ శేఖర్, టెక్నీకల్ అసిస్టెంట్ బూసిరాజు రాజన్న, కాంట్రాక్టర్, పెట్టెం రవి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచి
# త్వరితగతిన పూర్తి చేయండి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మున్సిపల్




అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులతో పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పట్టణంలోనీ పెండింగ్ పనులు, సిఎస్ఆర్ పథకం కింద చేపట్టిన పనులను త్వరితగతన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చతులాపూర్ లోని డంపింగ్ యార్డ్ నీ సందర్శించి తడి, పొడి, చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించి వేరు వేరు చేయాలని, పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చూడాలని, ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలని సూచించారు. అలాగే వేంకటేశ్వర ఆలయం ఏరియాలో గల నర్సరీని సందర్శించి రాబోవు వేసవికాలం దృష్ట్యా మొక్కలకు షేడ్ నెట్ ఏర్పాటు చేసుకుని, వివిధ రకాల పండ్ల మొక్కలను పెంచాలని, లక్ష్యాలకు అనుగుణంగా నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డిప్యూటీ ఇంజనీర్ ఎం సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు

**కడెం, ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్ :**

సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని బుదవారం చలో సెక్రెటరియేట్ ముట్టడికి రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిలుపు మేరకు మాసాయిపేట్ గ్రామ సర్పంచ్ ఎం రాము గౌడ్, చిన్న బెల్లాల్ గ్రామ సర్పంచ్ సౌధాని శ్రీకాంత్ యాదవ్, అంబర్ పేట గ్రామ సర్పంచ్ కొప్పుల లచ్చన్నలను కడం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని, మా పదవి కాలం పూర్తి అయి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు కూడా చెల్లించలేదు అని అన్నారు. ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదు , కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని, ఇలాంటి ముందస్తు అరెస్టు చేయడం మంచి పద్ధతి కాదని వెంటనే మా పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి కోరుతున్నామన్నారు.



# విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-**
**ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం జిల్లాలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు అంశాలపై వివరాలు తెలుసుకునేందుకు దాదాపు 40 పాఠశాలల ఉపాధ్యాయులకు వీడియో కాల్ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తూ ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్తు అందించే దిశగా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని మొగడ్ దగడ్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని గురుడిపేట గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న సి.ఆర్.టి.కె. శారద గైర్హాజరు కావడంపై ఎస్. ఈ.ఆర్.పి.పోచం,ప్రధానోపాధ్యాయులు అశోక్ లను వివరణ కోరగా ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు అయ్యారని తెలపడంతో సదరు సి.ఆర్.టి.ని విధుల నుండి తొలగించాలని ఆదేశించారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఆకస్మిక తనిఖీ చేసిన మంచిర్యాల్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 04, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ క్యాతనపల్లి పురపాలక సంఘం ప్రత్యేకాధికారి కుమార్ దీపక్ మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా కార్యాలయము నందు వివిధ విభాగాల పనుల గురించి అడిగి తెలుసుకున్నారు, ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు 100% వసూలు చేయాలని అలాగే పట్టణములోని ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా



చూడాలని అలాగే పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలని ఆదేశించారు. తదనంతరము నర్సరీని సందర్శించి మొక్కల పెంపకము చేపట్టి పూర్తిచేయాలని ఆదేశించినారు, డంప్ యార్డును పరిశీలించి బయో మైనింగ్ నిర్మాణము త్వరగా చేయాలని సూచించినారు, అనంతరం అమృత్ 2.0 కు సంబంధించి నిర్మాణము( ఎస్ఆర్ కె స్కూల్ ముందు, అమ్మ గార్డెన్ వెనుక ప్రాంతములో) చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణము త్వరగా పుర్తి చేసి ప్రజలకు నీటి సరఫరా చేయాలయాని సూచించినారు. ఈ కార్యక్రమములో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## బీట్ ఆఫీసర్ కు సన్మానం

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బీట్ ఆఫీసర్ రామయ్య ను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మజారుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం రేంజ్ కార్యాలయంలో సన్మానించారు.బీట్ ఆఫీసర్ రామయ్య 2021 లో అటవీ శాఖ లో ఉద్యోగంలో చేరారు.గతేడాది గ్రూపు 4 నోటిఫికేషన్ వెలువడడంతో ఒక వైపు వృత్తికి న్యాయం చేస్తూనే మరో వైపు గ్రూప్ 4 నోటిఫికేషన్ ఉద్యోగానికి సాధన చేశాడు.గ్రూపు 4 లో ప్రతిభ కనబర్చి మున్సిపల్ శాఖలో వార్డ్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ సందర్బంగా అటవీ శాఖ సిబ్బంది రామయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో సెక్షన్ ఆఫీసర్లు స్రవంతి, తిరుమల్ రావు,బీట్ ఆఫీసర్లు నర్సింహా రెడ్డి, వందన, సిబ్బంది వందన తదితరులు పాల్గొన్నారు.




## మాదిగల సంఘం మండల అధ్యక్షుడిగా బొమ్మేన మధు

**లక్ష్మణచందా, ఫిబ్రవరి 4,సూర్య మేజర్ న్యూస్.**



లక్ష్మణచందా మండల మాదిగల అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుడిగా చామన్ పెల్లి గ్రామానికి చెందిన బొమ్మేన మధును ఎంపిక చేశారు.ప్రతి గ్రామంలో కమిటీలు వేసి మాదిగల హక్కుల కోసం పోరాడాలి అని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలొ అసెంబ్లీ అధ్యక్షులు సుంకేట దశరత్, జిల్లా అధ్యక్షులు లక్ష్మన్, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహం నింపి ...ఉత్పత్తి సాధన

**- ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలి. - ఉత్పత్తి సాధనలో బెల్లంపల్లి ఏరియాను అగ్రగామిగా నిలపాలి. - బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్:**

ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపి ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం సంస్థ ప్రత్యేక ప్రోత్సాహక పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున ఖైరిగూడ ఉపరితల గని ఆవరణలో ప్రత్యేక ప్రోత్సాహక పథకంపై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎం ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాకు నిర్దేశించికున్న 37.50 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. ప్రత్యేక ప్రోత్సాహక పథకం ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చడంతో పాటు సంస్థ మనుగడను మరింత బలోపేతం చేయనుందన్నారు. రానున్న 55 రోజుల్లో ఉద్యోగులు గైర్హాజరు లేకుండా చుసుకోవలన్నారు. రక్షణతో పని చేసి ఉత్పత్తి సాధనలో బెల్లంపల్లి ఏరియాను అగ్రగామిగా నిలపాలన్నారు. జనవరి మాసంలో అత్యదిక ట్రిప్పులు నడిపిన శావల్, డంపర్ ఆపరేటర్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్, ఇంచార్జి ప్రాజెక్ట్ ఇంజినీర్ కె.నరేష్, మేనేజర్ జే.శంకర్, సేఫ్టీ ఆఫీసర్ ఎ. నారాయణ, డివై పీఎం వేణు, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అర్హత గల వారికి పరిహారం అందేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి04,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్స్ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**మందమర్రి, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్.**

ముదిరాజుల కుల ఆరాధ్య దైవం, కుల దేవత పెద్దమ్మతల్లి గుడి భూమి పూజ కార్యక్రమాన్ని మందమర్రి మండల కేంద్రంలోని సీఈఆర్ క్లబ్ ఏరియాలో నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు నెల్లి



రాజలింగు ముదిరాజ్, గరిగే సుమన్ ముదిరాజ్, పులిపాక సదానందం ముదిరాజ్ లు తెలిపారు. మంగళవారం కులస్తులతో కలిసి ఆలయ నిర్మాణ పనుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముదిరాజ్ ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఏ కార్యక్రమం చేసిన కుల ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవాలని అలాగే అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడి నిర్మించుకోవాలని, భవిష్యత్ లో ప్రభుత్వం కూడా అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడి అధికారికంగా నిర్మించాలని కోరారు. పెద్దమ్మ గుడులు ఐక్యమత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని, జాతి ఐక్యత అభివృద్ధి కోసం పాటు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ముదిరాజ్ కుల పెద్దలు కొమురయ్య, పిల్లి మల్లయ్య, కుందాల ఓదెలు, అంకం రాములు, భీమరి సదానందం, చెప్పాల రమేష్, బండారి కనకయ్య, పిల్లి మల్లేష్, బండారి రమేష్, పూలు కుమార్ స్వామి, పిల్లి శ్రీనివాస్, నెల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర టెలికామ్ డైరెక్టర్‌ను సన్మానించిన ధరంపూరి గ్రామస్తులు

**ఇచ్చోడ,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్.**

మండలం లోని ధరంపూరి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ రేణుక కృష్ణకుమార్‌ని పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్థానిక డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల



వేసి పంచశీల వందనా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గాయక్వాడ్ గిరిధారి,కావ్లే శేషరావు,ముకుందం,మారుతి, యశ్వంత్, చంద్రకాంత్, దశరధ్,నారాయణ్, దయానంద్‌తో పాటు రామా బాయి అంబేద్కర్ మహిళా మండలి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి కష్టాలు లేకుండా చూడాలి

**లక్ష్మణచందా, ఫిబ్రవరి 4,సూర్య మేజర్ న్యూస్.**

మండలంలో రానున్న వేసవిలో తాగునీటి కొరత లేకుండా చూడాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎ.ఈ.ఈ పుష్ప ఆదేశించారు.మిషన్ భగీరథ



"స్పెషల్ డ్రైవ్"లో భాగంగా మండలంలోని పీచరా, వడ్యాల్, రాచపూర్, వడ్యాల్ తండా పంచాయతీలను సందర్శించిన ఆమె ఆయా గ్రామ కార్యదర్శిలను, మిషన్ భగీరథ హెల్పర్సను నీటిని పొదుపుగా వాడాలి, నీరు వృధా చేయకుండా చూడాలని హెచ్చరించారు. కార్యక్రమంలో యం.పి.ఓ అమిర్జాన్,పంచాయతీ సెక్రటరీలు, మిషన్ భగీరథ హెల్పేర్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో 100కోట్లతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లకు మహర్దశ

### - బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్

**బోథ్, ఫిబ్రవరి 4,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క చొరవతో బోథ్



నియోజకవర్గ అభివృద్ధికి 15 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్టు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు. సి ఆర్ ఆర్ గ్రాంట్ ద్వారా ఐదు కోట్ల రూపాయలు, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 10 కోట్ల రూపాయలు వివిధ గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క మంజూరు చేసినారని వారికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సమీప భవిష్యత్తులో దాదాపు 100 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లకు మహర్దశ కల్పించబోతున్నట్టు, నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పర్చనున్నట్లు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తెలిపారు.

## బిజెపి వల్లే దేశ అభివృద్ధి

### ... జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్

**తలమడుగు ఫిబ్రవరి 4 సూర్యా మేజర్ న్యూస్:**

పది సంవత్సరాల నుంచి దేశంలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఇకముందు కూడా చేసేది బిజెపి ప్రభుత్వమేనని జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత హామీలను ప్రజలే ఎండ కడుతున్నారు. ఓట్లు దండు కోసం విపరీతమైన హామీలు ఇచ్చి ప్రజలను కష్టపెడుతూనే ఉంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సంపూర్ణ రుణమాఫీ కాలేదు, రైతు భరోసా రాలేదు, ఇందిరమ్మ ఇల్లు రాలేదు, ఇందిరమ్మ ఆత్మ భరోసా రాలేదు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలే గద్ద దింపే రోజు త్వరలో ఉందని అన్నారు. అనంతరం జిల్లా నాయకులు మండల నాయకులు తో కలిసి గ్రామంలో శబరి మాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, కన్వీనర్ స్వామి, ఉపాధ్యక్షులు ధనుంజయ్, బీజేవైఎం అధ్యక్షులు కిరణ్, నాయకులు నాగార్జున రెడ్డి, వెంకటస్వామి, కైలాస్, శశికాంత్, రవీందర్ రెడ్డి, సాయి, పురుషోత్తం, శ్రీకాంత్, వామన్, నారాయణరెడ్డి, అశోక్ తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి

### - అటవీ ప్రాంత గ్రామాల్లో భయం.. భయం!

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి అడవుల్లో గత ఆరు రోజులుగా పెద్దపులి బెంబేలెత్తిస్తుంది. కన్నాల, బుగ్గ శివారం అటవీ ప్రాంతంలో మకాం వేసి అటవీ అధికారులను, సిబ్బందిని కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. కొమురం భీం ఆసిఫాబాద్ అడవుల నుండి కన్నాల శివారులో సంతరిస్తున్న పెద్దపులిని బెజ్జూరు ప్రాంతానికి చెందిన బి 1గా నిర్ధారించినట్లు బెల్లంపల్లి రేంజ్ అటవీ అధికారులు వెల్లడించారు. గత నెల 30 నుండి ఈనెల 4 వరకు కన్నాల, బుగ్గ శివారు అటవీ ప్రాంతంలోనే బి1 సంచరిస్తూ అందరిని అడలెత్తించింది.వేటగాళ్ల బారి నుండి ఈ ప్రాంతానికి వచ్చిన పెద్దపులిని కాపాడేందుకు అటవీ అధికారులు నిరంతరం నిఘా నేత్రాల పరిశీలనలో కదలికలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూనే ఉన్నారు. పెద్దపులి సంచారం పై ప్రభావిత గ్రామాల ప్రజలను హెచ్చరిస్తూ అప్రమత్తం చేస్తూనే ఉన్నారు. గర్భవతిగా ఉన్న బి 1 నీటి వసతి,



ఆహారం సమృద్ధిగా ఉన్న బెల్లంపల్లిలోని కన్నాల, బుగ్గ అడవులను స్థావరంగా చేసుకుని ఇక్కడే మకాం వేస్తుందనే అభిప్రాయాలు సైతం వ్యక్తమయ్యాయి. దీంతో కన్నాల అడవులను ఆనుకొని ఉన్న లక్ష్మీపూర్, గాంధీనగర్, కుంట రాముల బస్తి, బుగ్గ గూడెం, వరి పేట, కరిశల ఘట్టం, అంకుశం, లింగధరి గూడెం, గుండు గూడెం గ్రామాల ప్రజలు తమ ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని గడుపుతున్నారు. కన్నాల అడవుల గుండా సమీపంలోని పెద్దనపల్లి శివారు ప్రాంతాల్లో సంచరించి తిరిగి కన్నాల, బుగ్గ రహదారిపై వాహనాలు ఆరు రోజులుగా ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. బుగ్గ దేవాలయం కూడా ఎండోమెంట్ అధికారులు మూసివేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బుగ్గ అటవీ ప్రాంతం వైపు వెళ్లాలంటేనే స్థానికులు భయపడుతున్నారు. సోమవారం రాత్రి వరకు కన్నాల బుగ్గ అడవుల్లో యదేచ్చగా సంచరించిన పెద్దపులి తాజాగా మంగళవారం రోజున కన్నాల అటవీ ప్రాంతానికి సమీపంలోని కాసిపేట మండల పరిధిలోని పెద్దనపల్లి పరిసర ప్రాంతంలోని పత్తి చేల మీదుగా దుబ్బగూడం వైపుకు వెళ్లినట్లు అటవీ సిబ్బంది గుర్తించిన పాదముద్రల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం పెద్దపులి కన్నాల అడవులను వీడి దుబ్బగూడం మీదుగా కాసిపేట అడవుల వైపు వెళ్లిపోయిందని అటవీ అధికారులు చెబుతున్నారు. అయితే ఆహారం దృశ్య మళ్ళీ పెద్దపులి కన్నాల బుగ్గ అటవీ ప్రాంతానికి వచ్చే అవకాశాలు లేకపోలేదు. కాజీపేట బెల్లంపల్లి మండలాలను ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచారం తీవ్రంగా ఉండడంతో పంట పొలాలకు వెళ్లే రైతులు, ప్రభావిత అటవీ గ్రామాల ప్రజలు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పులికి ఎలాంటి హాని తల పెట్టవద్దని, పెద్దపులి కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని అటవీ అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.ఆరు రోజులుగా పెద్దపులి సంచారంతో కాసిపేట, బెల్లంపల్లి మండలాల్లో హై టెన్షన్ వాతావరణ నెలకొంది.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**బోథ్, ఫిబ్రవరి 4,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బోరే రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము మోస పూరిత హామీలు గద్దెనెక్కి రైతుబంధు, రైతు రుణమాఫీ, మహిళలకు ఆసరా 4000 రూపాయల పెన్షన్, భూమిలేని నిరుపేదలకు 12,000, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, లక్ష రూపాయలు, కౌలు రైతుకు 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు అని అనడం ఎంతవరకు సమంజసం మోసపూరిత హామీలు ప్రజలను. మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని. ఈ బడ్జెట్లో నరేంద్ర మోడీ మధ్యతరగతి కుటుంబాలకు 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపు చేయడం జరిగిందని, దీనికి ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు 12 లక్షల ఆదాయానికి నాలుగు లక్షల పన్ను ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 12 లక్షల ఆదాయానికి 10 లక్షల పన్ను మరియు మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 12 లక్షల ఆదాయానికి రెండు లక్షలు కట్టాల్సి వచ్చేది. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో మధ్య తరగతి కుటుంబాలకు నచ్చే విధంగా 12 లక్షల ఆదాయం ఉన్నవారికి ఒక్క రూపాయి కూడా పన్ను కట్టవలసిన అవసరం లేకుండా ఈ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, బోరే రవీందర్ మాజీ మండల అధ్యక్షులు శుభష్ సూర్య, ప్రధాన కార్యదర్శి లాడెవర్ తుకారం, చామంతుల కృష్ణ, సొసైటీ చైర్మన్ కదం ప్రశాంత్ ఎంపీటీసీ లు మైపాల్, జుగాది రావు ,షేకన్న, శక్తి కేంద్ర ఇంచార్జ్ కచ్చకాయల హరీష్, పోలింగ్ బూత్ అధ్యక్షులు, బరే భోజన్న, శ్రీకాంత్ ,శివ ,రోహిత్ ,నల్ల గంగయ్య, సగం దాసు, అశోక్, వెంకటేష్ ,కట్ట భూమేష్, విజయ్, గంగాధర్, మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ఏఎస్ఐ తానాజీ నాయక్ అకాల మరణం బాధాకరం

**ఉట్నూర్ , ఫిబ్రవరి 04 మేజర్ సూర్య న్యూస్**

ఉట్నూర్కు చెందిన రాథోడ్ తానాజీ నాయక్ జన్నారం మండల ఏఎస్సైగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అత్రం సుగుణ అన్నారు. ఈసందర్భంగా మంగళవారం ఉట్నూర్ లోని వారి నివాసానికి వెళ్లి తార్నాజీ పార్థివ దేహానికి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తేలిపారు. అనంతరామ్ సుగుణ మాట్లాడుతు.. తానాజీ పోలీసు అధికారులకు ఏన్నో మంచిపనులు చేశారన్నారు. వారి మరణం పోలీసుల శాఖ తోపటు మండల ప్రజలకు తీరని లోటన్నారు. నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాల కల్పనకు కృషి

### -అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ

**వాంకిడి జనవరి 4,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మంగళవారం మండల



కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి అదనపు గదుల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతీ గృహ విద్యార్థులకు ఆట స్థలంతో నాణ్యమైన విద్యా పొందేలా చదువుకునేందుకు ఇబ్బందులు కలగకుండా అదనపు భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇందాని హైస్కూల్ను సందర్శించారు. మద్యాహ్న భోజనంలో నాణ్యత. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, రిజిస్టార్లు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచడం జరిగిందని, తప్పనిసరిగా నూతన మెనూ ప్రకారమే సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేయాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా దృష్టి సారించాలని ఆదేశించారు.

## అదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా రెండవసారి

### ,,,పతంగె బ్రహ్మానంద్

**అదిలాబాద్ (గుడిహత్నూర్):జనవరి 3 మేజర్ సూర్య న్యూస్:**

అదిలాబాద్ జిల్లా బీజెపీఅధ్యక్షుడిగా గుడిహత్నూర్ మండలకి చెందిన పతంగె బ్రహ్మానంద్ నియమితులయ్యారు ఈ మేరకు ఆదివారం బీజెపీ,పార్టీ తెలంగాణ సంఘటన వర్క్ ఎన్నికల నియమాలు ఆధారంగానే జిల్లా ఎన్నికల అధికారిబస్వాపురం లక్ష్మీ నరసయ్య జిల్లా అధ్యక్షుడిగా నియామక పత్రాలను స్వీకరించారు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన రాష్ట్ర నాయకులకు మరియు పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ అదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్ మరియు జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు గుడిహత్నూర్ మండల ప్రజలు మరియు బీజెపీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# దేవాలయాల్లో చోరీకి పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**భైంసా టౌన్,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్**





గత కొన్ని రోజులుగా భైంసా పట్టణంలో వరస దేవాలయాల్లో దొంగతనాలు పాల్పడిన ఒక దొంగను మంగళవారం తెల్లవారుజామున సుమారు 01:00 గంటలకు భైంసా క్రైమ్ పోలీసులు అత్యంత చాకచక్యంగా సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడు విజయ్ షిండే అశోక్‌ను పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. ఈ దొంగతనంలో సుమారు మూడు కిలోల 150 గ్రాముల వెండి సొత్తుని పోలీసు వారు స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానికి షర్మిల మాట్లాడుతూ ప్రజలు తమ తమ ప్రార్థనా స్థలాలు, వ్యాపార సముదాయాలు,నివాసాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాటి వల్ల నేరాలను అదుపు చేయవచ్చుని నెరస్థులను కనిపెట్టడంలో సహాయకారిగా ఉంటుందని తెలిపారు. భైంసా పట్టణంలో దొంగతనాలు నివారించడానికి పెట్రోలింగ్ వ్యవస్థని బలోపేతం చేయటం జరిగిందని,జిల్లా పోలీస సిబ్బంది రాత్రింబగళు ప్రజలను,వారి ఆస్తులను రక్షించడానికి నిరంతరం చురుకుగా ఉన్నారు. భైంసా పట్టణంలో తరచుగా జరుగుతున్న ఇట్టి దేవాలయ దొంగతనములు పట్టణములో ఒక అభద్రత వాతావరణాన్ని సృష్టించినాయి. ఇట్టి 04 సంఛలవాత్మక దేవాలయ దొంగతనములను తక్కువ కాలములో చేదించి పట్టుకోవడం వలన అన్ని అనుమానాలకు చెక్ పెట్టినట్టయ్యింది. ఇట్టి సంచలనం సృష్టించిన దొంగతనం కేసులను తక్కువ సమయములో చెదించి కరడుగట్టిన విజయ్ పిండే అనే అలవాటు పడిన దొంగని పట్టుకోవటంలో ఎప్పటికప్పుడు తగు సలహాలు సూచనలు ఇచ్చిన భైంసా సబ్ డివిజన్ ఏ ఎస్పీ అవినాష్ కుమార్ ఆధునిక సాంకేతికత , సిసి కెమెరాల సహాయముతో ఇన్ఫర్మేషన్‌ను సేకరించి నిందితుడిని పట్టుకోవడములో , చోరి పొత్తును రికవరీ చేయడములో చాకచక్యంగా వ్యవహరించిన భైంసా టౌన్ ఇన్స్పెక్టర్ గోపీనాథ్. ఎస్.ఐ. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్,పీ.పీ.లు ప్రమోద్, హరిబాబు, అంబదాస్,సుభాష్, శివరాజ్, శరత్ చంద్ర, డబ్ల్యూ.పీ.సీ.లు అనిత, సంగీత, హోమ్ గార్డ్ గంగారావ్ లను జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల అభినందించారు.

## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**భైంసా టౌన్,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ద్వారా చేస్తున్న సేవలు ప్రజలలో చైతన్యం తీసుకోవచ్చే కార్యక్రమాలు,విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి,నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్,భైంసా వర్కింగ్ కమిటీ చైర్మన్ భామిని మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయమైన రహదారి మూసివేత

**మందమర్రి, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని యాపల్ ఏరియాలో జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న తరుణంలో ప్రమాదాలకు నిలయమైన పాదచారుల రహదారిని మంగళవారం మూసివేశారు. పట్టణ సిఐ కే శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ లు జాతీయ రహదారి అధికారులతో కలిసి ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న రైలింగ్ లను మూసివేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గత సంవత్సరంలో ఈ రైలింగ్స్ మధ్య నుండి ప్రజలు రోడ్డు దాటడం వలన ప్రమాదాలు జరిగి నలుగురు మరణించగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో పోలీసులు నివారణ చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నోడల్ అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 16809 మంది పట్టభద్ర ఎమ్మెల్సీ ఓటర్లు, 1944 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 31 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఓటు వేసేటప్పుడు పాటించవలసిన నియమాలపై ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, నమూనా ఓటింగ్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నోడల్ అధికారులందరికి వారు నిర్వహించే విధులను వివరించారు. అధికారులు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, పోలింగ్ కేంద్రాల్లో గల వసతులను ధ్రువీకరించి, అవసరమైన చోట తగు వసతులను కల్పించాలన్నారు. ఓటింగ్ కోసం నమోదు చేసుకున్న ప్రతి ఒక్క ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు వచ్చే ఓటింగ్ సామాగ్రిని భద్రపరిచేందుకై తగు ప్రదేశాలను గుర్తించాలన్నారు. ఆర్డీవో కార్యాలయంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు వినియోగ విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగేలా విస్తృతంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 27వ తేదీన పోలింగ్, 10 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కామన్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లను ప్రారంభించినట్లు తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఏఆర్వో, పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అన్ని పార్టీలు తప్పనిసరి పాటించాలన్నారు. త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయబోయే వారి కోసం అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు గోవింద్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, సందీప్, దుర్గాప్రసాద్, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, గాజుల రవి గంగ్రత్ రమేష్, సిరికొండ రమేష్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్:**




బెల్లంపల్లి పట్టణంలో దార కళ్యాణి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపులో మధ్య తరగతి ప్రజలకు సంతోషాన్ని ఇచ్చే విధంగా ఆదాయ పన్ను పరిణితి 12 లక్షలకు పెంచడానికి దేశవ్యాప్తంగా మధ్యతరగతి కుటుంబాలు స్వాగతిస్తున్నాయి. అంతేకాకుండా ఈ బడ్జెట్ దేశ అభివృద్ధిలో ముందుకు వెళ్లే విధంగా అమలుపరిచిన నిర్మల సీతారామన్ మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సంధర్బంగా పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ మాట్లాడుతూ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్ 140 కోట్ల ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్ లక్షలమంది లేదా మధ్య తరగతి ఉద్యోగులకు,వ్యాపారస్తులకు ఉపయోగ కరమైన 12 లక్షల వరకూ ఆదాయ పన్ను రాయితీ కల్పిస్తూ మరియు ఎం ఎస్ ఎం ఈ పెద్దపీట వేస్తూ పేద మధ్యతరగతి వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగకరమైన ఈ బడ్జెట్ ను పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం నిర్వహించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల ఇంచార్జ్ మద్దేర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వడ్నాల స్వామి, ప్రభాకర్, పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఇల్లందుల ఊహ ప్రసన్న, బూత్ అధ్యక్షులు మాదాసు ప్రీతం, చింతకింది లావణ్య, పుల్లూరి రాము, కోదాటి స్వర్ణలత, కోదాటి కళావతి, ఎర్రోజు శ్రీనివాస్ గౌడ్, షేక్ బాబా, సూర్య తేజ, గంపల చంద్రమౌళి, కార్యకర్తలు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డ్ వచ్చిన సందర్బంగా మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లో మందకృష్ణ మాదిగను కలిసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, కుర్సం నీలాదేవి, జిల్లా శంకర్, కొంకటి లక్ష్మినారాయణ,రాంబాబు నాయక్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## గుండెపోటుతో జన్నారం అదనపు ఎస్ఐ మృతి

**జన్నారం, ఫిబ్రవరి 04, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం పోలీస్ స్టేషన్లో అదనపు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ తానాజీ నాయక్ (60) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. తానాజీ నాయక్ స్వగ్రామం ఉట్నూరు మండలం ఎంద గ్రామం. ఆయన 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ గా చేరి హెడ్ కానిస్టేబుల్ ఏఎస్ఐ గా ఆరు సంవత్సరాల క్రితం పదోన్నతి పై ఎస్సైగా నియమితులై జన్నారం పోలీస్ స్టేషన్లో అదనపు ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇతను నవంబర్ నెలలో పదవీ విరమణ పొందనున్నారు. రకరకాల సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చిన వారితో ఆప్యాయంగా పలకరిస్తూ జరిగిన సంఘటనలను తెలుసుకొని గొడవలు తలెత్తకుండా పరిష్కరించేవారు. ముఖ్యంగా భూతగాదాలు, భార్యాభర్తల గొడవలు తీవ్రస్థాయిలో ఉన్న వాటిని సైతం కౌన్సిలింగ్ ద్వారా ఇద్దరిని కలిపి ఇంటికి పంపిన ఘనుడు తానాజీ నాయక్ ఇక మనలో లేడని మండల ప్రజలు నమ్మలేకపోతున్నారు. చాతి నొప్పితో బాధపడుతున్నట్లు సిబ్బంది ద్వారా తెలుసుకున్న ఎస్ఐ గుండేటి రాజ వర్ధన్ తెల్లవారుజామున రెండున్నర గంటల ప్రాంతంలో హుటాహుటిన తానాజీ నాయక్ ను తమ సిబ్బంది జన్నారం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందాడని రాజవర్ధన్ తెలిపారు. తానాజీ మృతదేహాన్ని తన స్వగ్రామమైన ఉట్నూరుకు పంపించారు. అదనపు ఎస్ఐ తానాజీ మృతిని జన్నారం పోలీసులు నమ్మలేకపోతున్నారు. ఇంతకాలంపాటు కలిసి మెలిసి ఉన్న అధికారి మమ్మల్ని వదిలిపోయాడని విలపించారు.

## అక్కకొండ ఆలయ వార్షిక ఉత్సవాల కరపత్రాలు విడుదల

**కడెం, ఫిబ్రవరీ 04,సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని దిల్దార్ నగర్ గ్రామ సమీపంలో గల అరణ్య ప్రాంతంలో కొండ గుహ పై వెలిసిన శ్రీ అక్క కొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం రోజున ఈనెల 8నుండి 14 వరకు నిర్వహించు శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పోస్టర్ లను ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఏ. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి తొడిశెట్టి లక్ష్మీరాజం, కోశాధికారి మార్కపు లక్ష్మణ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొండాడి జగ్గ రావు, బుర్ర రాజ రమేష్ గౌడ్ , రాపర్తి లక్ష్మణ్, బైటిపల్లి నరసయ్య , సభ్యులు దాడిశెట్టి శ్రీనివాస్ , వంగ రాజన్న, కోము రేల్లి , మేకల రాజేష్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడిగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్.

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 3,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడిగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. నగునూరి వెంకటేశ్వర్ గౌడ1993లో బీజేపీలో చేరారు. గతం లో బీజేపీ లో పలు బాధ్యతలు నిర్వహించారు. 2007లో గ్రామపంచాయతీ చెన్నూరు వార్డుకు పోటీ చేసి గెలుపొందారు. 2014లో చెన్నూరు మండలం జెడ్పీటీసీగా పోటీ చేశారు.